క్లుప్తంగా

ఘనంగా దమ్మచక్ర పరివర్తన్ దివస్



పంచశీల జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇచ్చోడ: మండల కేంద్రంలో దసరా సందర్భంగా శనివారం అశోక దమ్మచక్ర పరివర్తన్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద పంచశీల జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దుబ్బాక సుభాష్, సిరిసిల్ల భూమయ్య, చిట్టి రవి, రాజు, విష్ణు, ఆరేపల్లి రవి, ముదుగు శ్రీను, రేణికుంట సురేశ్ పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా నారాయణ



జక్కుల నారాయణ

బోథ్: భారత దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా బోథ్ మండల కేంద్రానికి చెందిన జక్కుల నారాయణ నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు గిద్ది రాజేశ్ నియామకపత్రాన్ని అందజేశారు. దివ్యాంగుల హక్కుల కోసం పోరాటం చేస్తానని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారితో కంది శ్రీనివాస రెడ్డి

కైలాస్‌నగర్: పట్టణంలోని రణదివేనగర్ నుంచి లోక ప్రవీణ్ రెడ్డి, ఇంతియాజ్ ఖాన్ ఆధ్వర్యంలో 4వ వార్డు బంగారిగూడ నుంచి అఫ్రోజ్ ఖాన్, గంగారం ఆధ్వర్యంలో, పోరెడ్డి కిషన్ ఆధ్వర్యంలో చాందా (టి) గ్రామం నుంచి పలువురు బీఆర్ఎస్, బీజేపీల నాయకులు ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. గతంలో కంటే కాంగ్రెస్ పార్టీ బలపడిందన్నారు.

నేతకాని కులస్తుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఉట్నూర్‌రూరల్: నేతకాని మహర్ కులస్తుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్‌కు వినతిపత్రం అందజేశారు. ఆదివారం పలు కార్యక్రమాలకు విచ్చేన ఎమ్మెల్యేను నేతకాని మహర్ సంఘ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని, నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తపల్లి గంగేశ్, వెంకటేశ్, కేశవ్, చంద్రపాల్ పాల్గొన్నారు.

పరామర్శ

ఇంద్రవెల్లి: కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ సోమసే వెంకట్‌రావ్ గత కొంత కాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అదివారం వెంకట్‌రావ్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయన వెంట నాయకులు ముఖడే ఉత్తం, ఎండీ మసుద్, నాగ్‌నాథ్, జహిర్, జితేందర్ ఉన్నారు.

హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

నేరడిగొండ: దసరా పండుగ సందర్భంగా మండల కేంద్రంలో గల జమ్మి చెట్టుకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పెద్ద హనుమాన్ కాలనీలో గల హనుమాన్ ఆలయంలో బంగారం సమర్పించారు. బోథ్ నియోజకవర్గ ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేకు సన్మానం

నేరడిగొండ: బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను మహిళలు ఘనంగా సన్మానించారు. శనివారం మండలంలోని రాజురా గ్రామంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ సంబరాలు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. మన సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

ఘనంగా విజయదశమి వేడుకలు



ఉట్నూర్‌రూరల్: ఎమ్మెల్యే వివేక్‌ను సన్మానిస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



నేరడిగొండ: ఆయుధ పూజ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఉట్నూర్ రూరల్: రావణ దాహనం చేస్తున్న దృశ్యం

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా విజయదశమి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. సాయంత్రం డప్పుచప్పుల మధ్య గ్రామస్తులు జమ్మి చెట్టు వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఆకులు సేకరించి కుటుంబ సభ్యులు, బంధువులకు ఇచ్చి ఆలింగనం చేసుకున్నారు. దసరా శుభాకాంక్షలు చెప్పుకొని సరదగా గడిపారు. రాజకీయ పార్టీ కార్యాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహించారు. పలు గ్రామాల్లో రావణ దహన కార్యక్రమాలను చేపట్టారు.

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు నివాసంలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే వివేక్ పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సత్కరించాఉ. ఒకరినొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



ఆదిలాబాద్‌టౌన్: జోగు రామన్నకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ధ్యాన చంద్ హాకీ ఫీల్డ్‌లో శనివారం దసరా వేడుకలు నిర్వహించారు. హాకీ క్రీడా సామగ్రికి ఆయుధ పూజ చేశారు.



ఆదిలాబాద్: వాహన పూజ చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్



కైలాస్‌నగర్: వాహనాలకు పూజలు చేస్తున్న శ్రీనివాస రెడ్డి



బోథ్: ఆయుధ పూజ చేస్తున్న సీఐ, ఎస్సై



ఆదిలాబాద్: హాకీ క్రీడా సామగ్రికి పూజలు నిర్వహిస్తున్న పార్థసారధి



ఇచ్చోడ: ఆయుధ పూజ చేస్తున్న సీఐ భీమేశ్



నార్నూర్: ఖందేవ్ ఆలయంలో..

అభివృద్ధి కోసం పోరాటాలు



నివాళులర్పిస్తున్న నాయకులు

ఎదులాపురం: అభివృద్ధి కోసం సీపీఎం నిరంతరం పోరాటాలు చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో 11వ పట్టణ మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ సీనియర్ నాయకురాలు లంక జమున ముందుగా జెండా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులు అమరవీరులు సీతారాం ఏచూరి, పుచ్చలపల్లి సుందరయ్య, బుద్ధదేవ్ భట్టాచార్య, మల్లు స్వరాజ్యంలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం ఇళ్ల స్థలాల కోసం చేసిన పోరాటాల ఫలితంగా పట్టణం విస్తరించిందని అన్నారు. రణదివేనగర్, సుందరయ్యనగర్, భగత్‌సింగ్‌నగర్, దుర్గానగర్, వరలక్ష్మీనగర్, లీలానగర్, గాంధీనగర్ లాంటి అనేక వార్డులు ఆవిర్భవించాయన్నారు. ఆదిలాబాద్ టు ఆర్మూర్ వరకు రైల్వేలైన్ సాధన, సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పునరుద్ధరణ కోసం, విమానాశ్రయం నిర్మాణం, టెక్స్‌టైల్స్ పార్క్ ఏర్పాటు కోసం ఉద్యమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. లంక రాఘవులు, అన్నమొల్ల కిరణ్, పూసం సచిన్, సురేందర్, మంజుల, బొజ్జ ఆశన్న, అగ్గిమల్ల స్వామి, పండుగ పొచ్చన్న, కోవే శకుంతల పాల్గొన్నారు.

నేడు సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఇంద్రవెల్లి: ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్‌యార్డులో సోమవారం ఉదయం 10 గంటలకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేతుల మిదుగా సోయా పంట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు పీఏసీఎస్ సీఈవో ధరంసింగ్ అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 4892 రూపాయలతో రైతుల నుంచి సోయా కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది



సన్మానిస్తున్న బలరాం జాదవ్

బోథ్: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, విలువలతో కూడిన విద్యను అందించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల కుటుంబ సభ్యులతో పాటు రమణగౌడ్, గోడిసెల, అల్లం సాయికృష్ణ, అడేపు నరేశ్, ఉసికెల కార్తీక్ పాల్గొన్నారు.

సన్మానం



యువతిని సన్మానిస్తున్న సంఘం పెద్దలు

బోథ్: మండలంలోని సొనాల గ్రామంలో ఇటీవల డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన తొమ్మిది మందిని పూలే వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల రమేశ్, సుభాష్ సూర్య, యోగానంద స్వామి, బొాక్కెట్టి రమేశ్, సాగర్, భీంసింగ్, బోజరాజు, భూమారెడ్డి పాల్గొన్నారు.

తాంసి: భీంపూర్ మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన కుమ్ర సాయిప్రియ ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపికై ంది. ఉద్యోగం సాధించిన యువతిని ఆదివారం ఘనంగా సన్మానించారు. పర్ధాన్ సమాజ్ పెద్దలు మహేందర్, సంతోశ్, వామన్ సుభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు



శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. చివరి రోజులు సర్వజనిక్ దుర్గా మండపం, పర్ధాన్‌గూడ మండపాల వద్ద ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో పాటు బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్‌లు ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలన్నారు. శోభాయాత్రలో యువతులు, మహిళలు చేసిన సంప్రదాయ నృత్యం ఆకట్టుకుంది.

నేరడిగొండ: దుర్గామాత ఆశీర్వాదం నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని న్యూ హనుమాన్ కాలనీతో పాటు పెద్ద హనుమాన్ కాలనీ దుర్గామాత నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు.

ఆదిలాబాద్‌టౌన్: దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సామాజిక కార్యకర్త మౌనిష్ రెడ్డి పట్టణంలోని పలు కాలనీల్లో ప్రతిష్ఠించిన శారద దేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగా ఆదివారం పంజేషా, అనుకుంట, టైలర్స్ కాలనీల్లో పూజలు చేశారు. ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



శారద దేవికి పూజలు చేస్తున్న మౌనిష్ రెడ్డి

'నియంతలా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే'

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ నియంతలా వ్యవహరిస్తున్నారని, ఆదిలాబాద్ తన సొంత జాగీరు అనుకుని ఒక జమీందారులా భావిస్తున్నాడని ఆదిలాబాద్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి మండిపడ్డారు. దసరా వేడుకల ఆహ్వాన పత్రికలో మాజీ మంత్రి జోగు రామన్న పేరు కాని, పట్టణ ప్రథమ పౌరుడు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ పేరు కానీ లేకుండా ఉత్సవాలు నిర్వహించడాన్ని తప్పుబట్టారు. ఆదివారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో మాట్లాడారు. ఏకపక్ష నిర్ణయాలతో అందరిని కలుపుకపోయే మంచి సంస్కృతిని విస్మరిస్తున్నాడని, ఆరోపించారు. సమావేశంలో నాయకులు గుడిపల్లి నగేశ్, మునిగెల నర్సింగ్, మంచికట్ల ఆశమ్మ, కలాల శ్రీనివాస్, బండారి సతీష్, సంద నర్సింగ్, ఆవుల వెంకన్న, పోరెడ్డి కిషన్, షకీల్, దొగ్గలి రాజేశ్వర్, ఖయ్యుం, మానే శంకర్, మంచాల మల్లయ్య, రాహుల సోమన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కంది శ్రీనివాస రెడ్డి

కుమురంభీం వర్ధంతి విజయవంతం చేయండి

ఇంద్రవెల్లి: కెరిమెరి మండలంలోని జోడేఘాట్ వద్ద ఈనెల 17న నిర్వహించే కుమురం భీం వర్ధంతి విజయవంతం చేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని అమరవీరుల స్తూపం వద్ద వర్ధంతి పోస్టర్ ఆవిష్కరించారు. ఉమ్మడి జిల్లా నలు మూలల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు పుర్క చిత్రు, నాయకులు జుగ్నాక్ భారత్, గేడం భారత్, ఆత్రం అశోక్, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న తుడుందెబ్బ నాయకులు

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

ఖానాపూర్: మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో ఉన్న శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 13వ తేదీ నుంచి 19వరకు ఆలయ బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 13న స్వస్తి పుణ్యాహవచనం, రక్షా బంధనం, అంకురారోపణ, కులదేవతాస్థాపన, 14న అభిషేకం, మంగళహారతి, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ఠాపన, విష్ణుయాగం, అన్నదానం, ధ్వజారోహణతోపాటు రాత్రికి స్వామివారి ఎదుర్కోళ్ల అనంతరం కల్యాణం, 15న విష్ణు యాగం, బలిహారణం, సదస్యం వేదగోష్ఠి, భేరిపూజ, 16న పండితులు శ్రీమాన్ చక్రపాణి నర్సింహమూర్తిచే దోపు కథాకాలక్షేపం, 17న విష్ణు యాగం, నవగ్రహయాగం, మంత్ర పుష్పం తోపాటు జాతర, రథప్రాణ, ప్రతిష్ఠ, రథబలి, రథోత్సవంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, 18న పూర్ణాహుతి, శేషహోమం, బలిహారణం, అభిషేకార్చనలు, 19న పుష్పయాగం, నాగవెల్లి, ఉద్వాసనబలి, గ్రామబలితో ఉత్సవాలు ముగుస్తాయని అర్చకులు ఆచార్య కోటపల్లి అనీశ్ తెలిపారు.



సుర్జాపూర్ ఆలయం (ఫైల్)

కార్యవర్గం ఎన్నిక

బోథ్: మండలంలోని కౌఠ(బి) గ్రామంలో రెడ్డి సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సింగడి పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఇట్టెడి సత్యనారాయణ రెడ్డి, కోశాధికారిగా మెట్టిపెల్లి రాంచందర్ రెడ్డి, సభ్యులుగా క్లెం మురళీధర్ రెడ్డి, నోముల నరేశ్‌రెడ్డి, ఇట్టెడి సాగర్ రెడ్డి, కోట ప్రభాకర్ రెడ్డి, రావుల సాయిరెడ్డి, బద్దం రాకేశ్‌రెడ్డి, చింతలపెల్లి నరసింహారెడ్డి, సింగడి రాంరెడ్డిలను ఎన్నుకున్నారు. సంఘం సంక్షేమానికి పాటుపడతామని నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు.

తీజ్ సంబరాల్లో ఎమ్మెల్యే

కుంటాల: మండలంలోని అంబకంటితండాలో శనివారం తీజ్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరై పూజలు చేశారు. సంస్కృతి, సంప్రదాయాలను పాటించాలన్నారు. నీట్‌లో సీటు సాధించిన జాదవ్ దివ్యను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అప్క గజ్జారాం యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాదవ్ రాజేశ్‌బాబు, పి.వెంగల్‌రావు, మాజీ జెడ్పీటీసీ విమల గోకుల్, మాజీ సర్పంచ్ జాదవ్ శంకర్, మాజీ ఎంపీటీసీ సుధాకర్, తండానాయక్, నారాయణ నాయ క్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణహిత వినాయక మండలికి బహుమతి

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని మోచీగల్లి కాలనీలోని శ్రీ దక్షిణాముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్ఠించిన పర్యావరణహిత మట్టి వినాయక మండలి బహుమతిని గెల్చుకుంది. శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠాధిపతి యోగానంద సరస్వతి స్వామి సౌజన్యంతో ఆలయంలో వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తున్నారు. గత 40 సంవత్సరాలుగా ఆలయంలో పర్యావరణహితంగా సాంప్రదాయబద్ధంగా వేడుకలను నిర్వహిస్తున్నందుకు హిందూ సమాజ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన దసరా వేడుకల్లో జ్ఞాపికను అందించారు. ఈ వేడుకలను రేఖా సత్యనారాయణ గౌడ్ ప్రారంభించగా, వారి కుటుంబ సభ్యులు, స్థానిక కాలనీవాసులు, మండలి ప్రతినిధులు జ్ఞాపిక అందుకున్నారు



బహుమతిని అందుకుంటున్న మండలి సభ్యులు

'ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదు'

ఎదులాపురం: దసరా ఉత్సవంలో భాగంగా నిర్వహించే రావణ దహన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్‌ను ఆహ్వానించకుండా హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు హన్మండ్లు ఏకపక్షంగా వ్యవహరించారని మున్సిపల్ కౌన్సిల్ ఫోరం, కౌన్సిలర్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం మాట్లాడారు. ఉత్సవ సమితి అధ్యక్షుడు పట్టణ ప్రథమ పౌరుడిని వేడుకలకు ఆహ్వానించకపోవడం సరికాదని, ఇప్పటికై నా బుద్ధి మార్చుకోవాలని హితవు పలికారు

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో..

దసరా వేడుకలకు పట్టణ ప్రథమ పౌరుడిని ఆహ్వానించకపోవడాన్ని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు కాళ్ల విఠల్ తీవ్రంగా ఖండించారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం మాట్లాడారు. వేడుక నిర్వాహకులు హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు హన్మండ్లు వైఖరిని తప్పుబట్టారు. ఇలాంటి మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.



మాట్లాడుతున్న కౌన్సిలర్లు

టీయూడబ్ల్యూజే- ఐజేయూ అడహక్ కమిటీ ఎన్నిక

ఆదిలాబాద్‌టౌన్: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే -ఐజేయూ) ఆదిలాబాద్ జిల్లా అడహక్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా పి.దేవిదాస్, కోకన్వీనర్‌గా ఎం.రాజేశ్వర్‌లు ఎన్నికైనట్లు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విరాసత్ అలీ, రామ నారాయణ రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఇళ్ల స్థలాల మంజూరుకు ఐజేయూ కృషి చేస్తుందని తెలిపారు.



దేవిదాస్



రాజేశ్వర్